[2010] 6 S.C.R. 796

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ఇతరులు

వర్సెస్

# M/S. ఓబుళాపురం మైనింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతరులు మొదలైనవారు

(ప్రత్యేక అనుమతి పిటీషను (C) నెంబరు 7366-7367/2010)

మే 10, 2010

[K.G. బాలకృష్ణన్, భారత ప్రధాన న్యాయమూర్తి, దీపక్ వర్మ మరియు డా.B.S. చౌహాన్, న్యాయమూర్తులు]

*మధ్యంతర ఉత్తర్వులు:*

*గనులు మరియు ఖనిజాలు–ఇనుప ఖనిజం తవ్వే హక్కు–మైనింగ్ లీజుల పరిధిలోకి వచ్చే ప్రాంతాల సరిహద్దుల వివాదాస్పదం–సరిహద్దుల నిర్ధారణకు కమిటీ ఏర్పాటు–ఇంతలో, 1వ నెం. ప్రతివాది–కంపెనీ కర్ణాటక రాష్ట్రంలోకి రాని లేదా కర్ణాటక సరిహద్దుకు ఆనుకొని లేని వివాదరహిత ప్రాంతంలో మాత్రమే మైనింగ్ కార్యకలాపాలను ప్రారంభించడానికి అనుమతించబడుతుంది–4.5.2010 తేది గల బేస్ మ్యాప్ అనుబంధం 'A' ప్రకారం దాని లీజుకు తీసుకున్న ప్రాంతం పరిధిలోకి వచ్చే, కానీ ఇతర లీజుకు తీసుకున్న వారి లీజుకు తీసుకున్న ప్రాంతం పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో ఎటువంటి మైనింగ్ కార్యకలాపాలు చేయడానికి ఇది అనుమతించబడదు – పక్షాల మధ్య ఈక్విటీలను రూపొందించడానికి 1వ నంబరు ప్రతివాదికి ఈ అనుమతి మంజూరు చేయబడింది, అయితే దాని కారణంగా, 1వ నంబరు ప్రతివాది ఎటువంటి హక్కును క్లెయిము చేయలేరు, ఎందుకంటే ప్రత్యేక అనుమతి పిటిషన్ల విచారణ సమయంలో అదే చివరకు తీర్పు ఇవ్వబడుతుంది–సుప్రీంకోర్టు ఆమోదించిన 22.3.2010 తేది గల ఉత్తర్వు ద్వారా ఏర్పాటు చేసిన కమిటీ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులను గుర్తించడం కొనసాగిస్తుంది – ఈ వ్యాజ్యంలో కర్ణాటక రాష్ట్రం ప్రతివాది కానందున, ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన అటవీ శాఖ, గనుల శాఖ అధికారులను నియమిస్తారు, తద్వారా నిర్ణీత వ్యవధిలో సరిహద్దు నిర్ణయానికి సహకరించి, పూర్తి సహాయం అందించవచ్చు – కమిటీ సమర్ధవంతంగా సరిహద్దు నిర్ణయించే ప్రయోజనం కోసం, సరిహద్దు నిర్ణయించవలసిన ప్రాంతంలో గనుల తవ్వకం కార్యకలాపాలను నిలిపివేయమని 1వ నంబరు ప్రతివాదిని అడగడానికి అనుమతి ఉంటుంది మరియు 1వ నంబరు ప్రతివాది దానిని ఖచ్చితంగా పాటించాలి.*

సివిలు అప్పీలు అధికార పరిధి: SLP (సివిలు) నెం(లు). 7366-67/2010.

W.P.నెంబరు 25910/2009 మరియు W.P.నెంబరు 26083/2009 లో హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయస్థానం తేదీ 26.02.2010 నాడు ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వు నుండి.

G.E. వాహన్వతి, AG, గోపాల్ సుబ్రమణ్యం, SG, K. పరాశరన్, P.P రావు, ముకుల్ రోహత్గి, P.S. నరసింహ, T.V. రత్నం, పారి వేంధన్, K. రాఘవచరాయులు, శ్రీధర్ పోతరాజు, మదుకర్, D. జూలియస్ R., గైచంగ్పో గంగ్మై, అమన్ అహ్లువాలియా, D.S. మహ్రా, G. ఉమాపతి, M.M. మణివేల్ (రాకేష్ K. శర్మ తరపున), హాజరగు పక్షాల తరపున.

కోర్టు ఈ క్రింది ఉత్తర్వులను జారీ చేసింది.

**ఉత్తర్వు**

1. సహజవనరు అయిన ఇనుప ఖనిజ తవ్వకాలపై హక్కును నిర్ణయించడం రెండో విడత వ్యాజ్యంలో ఈ కోర్టుకు చేరింది. 6.11.2009, 20.11.2009 తేది గల హైదరాబాద్ లోని ప్రధాన ముఖ్య అటవీ సంరక్షకుడు మరియు 23.11.2009 తేది గల కేంద్ర సాధికారత కమిటీ సభ్యుడు జారీ చేసిన లేఖల ఆధారంగా, 1వ నంబరు ప్రతివాది-కంపెనీ (R-1 రెండు SLP లలో భిన్నంగా ఉన్నారు) యొక్క మైనింగు కార్యకలాపాలను నిలిపివేస్తూ, 25.11.2009 తేదీన జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తర్వును రెండు ప్రత్యేక అనుమతి పిటీషన్లలో 1వ నంబరు ప్రతివాది సవాలు చేశారు. హైదరాబాద్ లోని హైకోర్టు 1వ నంబరు ప్రతివాది-కంపెనీకి అనుకూలంగా జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులకు వ్యతిరేకంగా, రిట్ పిటిషన్ లో సవాలు చేసిన ఆ ఆదేశాలకు వ్యతిరేకంగా, 1వ నంబరు ప్రతివాది-కంపెనీ నిషేధాజ్ఞ మంజూరు కోసం ఎటువంటి కేసు దాఖలు చేయలేదని, అందువల్ల, హైకోర్టు డివిజను ధర్మాసనం ఆమోదించిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని, ఈ కోర్టులో ప్రత్యేక అనుమతి పిటీషన్లు పెండింగ్ లో ఉన్నంత వరకు, వాటిని నిలిపివేయాలని పేర్కొంటూ రాష్ట్రం SLP (C) నెంబరు 35169-35170 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ఇతరులు వర్సెస్ ఓబుళాపురం మైనింగు కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతరులు శీర్షికతో ఈ కోర్టు యందు దాఖలు చేసింది.

2. ఆ విషయాలు 14.1.2010 తేదీన ఈ కోర్టు ముందు విచారణకు వచ్చాయి. ప్రత్యేక అనుమతి పిటిషన్లు హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉన్నందున, నాలుగు వారాల వ్యవధిలో, చట్టానికి అనుగుణంగా, యోగ్యత ఆధారంగా ఈ విషయాన్ని పరిగణనలోకి

తీసుకోవాలని హైకోర్టుకు చేసిన అభ్యర్థనతో వాటిని పరిష్కరించడం సముచితమైనదిగా పరిగణించబడింది. అయితే, ఈ కోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వు కొనసాగుతుందని, అంటే రిట్ పిటిషన్లు నడుస్తున్నంత వరకు 1వ నెంబరు ప్రతివాది ద్వారా గనుల తవ్వక కార్యకలాపాలు నిర్వహించబడవని ఆదేశించింది.

3. ఈ కోర్టు ఆమోదించిన 14.1.2010 తేది గల ఉత్తర్వు యొక్క సంబంధిత భాగం సిద్ధంగా సూచింపబడుటకు ఈ క్రింద పునరుత్థాటించబడింది:

"C.E.C. నివేదికకు సంబంధించి తమ వాదనలను లేవనెత్తడానికి రెండు పక్షాలకు అనుమతి ఉందని మేము స్పష్టం చేస్తున్నాము. దీనికి సంబంధించిన ఏదైనా అంశం ఈ కోర్టు ముందు పెండింగులో ఉన్నందున C.E.C. నివేదికను యోగ్యత ఆధారంగా పరిగణనలోకి తీసుకోకుండా హైకోర్టును అడ్డుకోనవసరం లేదు. ఈ లీజులకు సంబంధించి నివేదిక సమర్పించాలని ఈ కోర్టు ప్రత్యేకంగా C.E.C. ని ఆదేశించలేదని స్పష్టం చేస్తున్నాం. ఈ చర్యలలో ప్రతివాదులలో ఒకరిగా చేయబడిన C.E.C. ని కూడా హైకోర్టు విచారిస్తుంది. C.E.C. పేర్కొన్న సంగతులను హైకోర్టు యోగ్యత ఆధారంగా పరిగణించవచ్చు. ఆక్షేపిత ఉత్తర్వులోని షరతులలో ఒకటి ఏమిటంటే, దరఖాస్తుదారులకు నోటీసులు ఇచ్చిన తరువాత లీజుకు తీసుకున్న ప్రాంతాల సరిహద్దులను గుర్తించడానికి, మరియు నిర్ణయించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి స్వేచ్ఛ ఉంటుంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం చేయవచ్చు మరియు హైకోర్టు తుది ఉత్తర్వు జారీ చేసే వరకు, ఈ షరతుకు సంబంధించి తప్ప, ఈ కోర్టు ఆదేశించిన మధ్యంతర నిలుపుదల కొనసాగుతుంది. 18.01.2010 తేదీన ఇరు పక్షాలు హైకోర్టు ముందు హాజరు కానున్నాయి. ఈ అప్పీళ్ళు తదనుగుణంగా పరిష్కరించబడినవి. పర్యవసానంగా, ప్రత్యేక అనుమతి పిటీషను (C) నెంబర్లు 1301/2010 మరియు 1379/2010 కూడా పరిష్కరించబడినవి. ఖర్చులు లేవు.

తమకు అంతర్జాతీయ ఒప్పందాలు ఉన్నాయని ప్రతివాది తరఫు న్యాయవాది చెబుతున్నందున, వీలైనంత త్వరగా, కనీసం నాలుగు వారాల వ్యవధిలో కేసులను పరిష్కరించడానికి హైకోర్టు ప్రయత్నించాలి."

4. ఈ కోర్టు ఇచ్చిన ఉత్తర్వు దృష్ట్యా, ఈ విషయాన్ని యోగ్యత ఆధారంగా హైకోర్టు డివిజన్ బెంచి మరోసారి విచారణ జరిపింది. సవివరమైన, హేతుబద్ధమైన తీర్పు, ఉత్తర్వుల ద్వారా 1వ

నెంబరు ప్రతివాది దాఖలు చేసిన రిట్ పిటిషన్లను అనుమతించి, రిట్ పిటిషన్లలో సవాలు చేసిన ఉత్తర్వులను త్రోసిపుచ్చుతూ హైకోర్టు తీర్పు వెలువరించింది.

5. వివాదాస్పద తుది ఉత్తర్వుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరోసారి వ్యధితుడై, రెండు వేర్వేరు ప్రత్యేక అనుమతి పిటిషన్లను దాఖలు చేసి ఈ కోర్టును ఆశ్రయించింది. అదే 11.3.2010 తేదీన ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. తెలుపబడిన తేదీన, ఈ క్రింది ఉత్తర్వు జారీ చేయబడింది:

"22.3.2010 తేదీన జాబితాలో చేర్చాలి.

అప్పటి వరకు ప్రస్తుత స్థితి కొనసాగుతుంది."

6. 22.3.2010న ఇరుపక్షాల తరఫున హాజరైన వారి న్యాయవాది ద్వారా కొంతకాలం విచారణ జరిగింది. పక్షాలు చేసిన తీవ్రమైన ఆరోపణలు మరియు ప్రతి–ఆరోపణలను దృష్టిలో ఉంచుకుని, మధ్యంతర చర్యగా, మొదట వివాదాస్పద మైనింగు లీజుల సరిహద్దులను రూపొందించడం మరియు నిపుణులచే నిర్ణయించడం/గుర్తించడం సముచితమని భావించారు, అప్పుడు మాత్రమే, 11.3.2010 తేది గల యథాతథ స్థితిని ఖాళీ చేయడం/సవరించడం గురించి తగిన ఉత్తర్వును జారీ చేయడం సముచితమని భావించారు. 22.3.2010 తేది గల ఉత్తర్వు యొక్క సంబంధిత కార్యాచరణ భాగం క్రింద పునరుత్పాటించబడింది:

> "మధ్యకాలీన చర్యగా, ఈ ఆరు మైనింగు లీజుల సరిహద్దులను డెహ్రాడూన్ ప్రధాన కార్యాలయానికి చెందిన సర్వే ఆఫ్ ఇండియా సీనియర్ ప్రతినిధులు/అధికారితో కూడిన బృందం నిర్ణయించాలని/గుర్తించాలని మేము ఆదేశిస్తున్నాము. ఇతరులు పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ, మైనింగు విభాగం, అటవీ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ నుండి సభ్యులుగా ఉంటారు. సర్వేయర్ సహాయంతో లీజుదారుల ప్రతినిధులు, ఎవరైనా ఉంటే, సర్వే బృందంలో ప్రాతినిధ్యం వహించవచ్చు, ఇక్కడ పైన పేర్కొన్న విధంగా పనిని త్వరితగతిన పూర్తి చేయడానికి బృందానికి వీలు కలుగుతుంది.
>
> మొదటి ప్రతివాదికి వరుసగా 68.5 హెక్టార్లు, 25.98 హెక్టార్లు మరియు 39.5 హెక్టార్లతో కూడిన మూడు మైనింగు లీజులు లభించాయి. సర్వే ఆఫ్ ఇండియా నేతృత్వంలోని బృందం ముందుగా 68.5 హెక్టార్ల భూమికి సంబంధించి సర్వే చేసి 9.4.2010 తేదీలోగా నివేదిక సమర్పించాలని ఆదేశించబడ్డారు. ఈ లీజు యొక్క సర్వే ముగిసిన వెంటనే, వారు మిగిలిన ఐదుగురు అద్దెదారులు కలిగి ఉన్న మిగిలిన మైనింగు లీజులతో ముందుకు సాగవచ్చు. ఈ బృందం 26.3.2010 తేదీన సమావేశమై, ఆ తరువాత వెంటనే రోజువారీ

ప్రాతిపదికన కొలత పనిని ప్రారంభిస్తుంది. 9.4.2010 తేదీ వరకు ఈ లీజులలో గనుల తవ్వకం కార్యకలాపాలు ఉండవు.

ఈ ఉత్తర్వు కాపీని వెంటనే డెహ్రాడూన్ లోని సర్వే ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయానికి పంపించి, ఫ్యాక్స్ కూడా చేయాలి.

9.4.2010 తేదీన జాబితాలో చేర్చాలి."

7. 9.4.2010 తేదీన ఈ కోర్టు ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా మధ్యంతర నివేదిక సమర్పించబడింది. ఈ మధ్యంతర నివేదికలో, తదుపరి పనికి ఈ క్రింది సిఫార్సులు కోరబడ్డాయి:

"(1) వేర్వేరు గనుల యాజమానులకు లీజులు కేటాయించిన లీజు నక్షాలు చాలా గమనించదగిన సరళ మరియు కోణీయ దోషాలను కలిగి ఉన్నాయి. వాటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సవరించాల్సిన అవసరం ఉంది.

(2) ప్రతి క్లస్టర్ లోని అన్ని లీజు ప్రాంత రేఖాచిత్రాలను గ్రామ మూడు రోడ్ల కూడలి, గ్రామ సరిహద్దు/అంతర్రాష్ట్ర సరిహద్దు స్తంభాలు, వాటి కొ-ఆర్డినేట్లు వంటి శాశ్వత స్వభావం కలిగిన కనీసం రెండు సాధారణ నిర్దేశ గుర్తులను సూచిస్తూ తయారు చేయాలి. అంతర్రాష్ట్ర సరిహద్దు నుంచి దూరమును నక్షాలపై స్పష్టంగా పేర్కొనాలి.

(3) రెండు ప్రభుత్వాల స్థానిక అధికారులు చూపినట్లుగా ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్రాల మధ్య అంతర్రాష్ట్ర సరిహద్దు ఇటీవలి సర్వే ఆఫ్ ఇండియా స్థలాకృతి పటంలో కనిపిస్తుంది. అయితే దీనిని సంబంధిత ప్రభుత్వం ధృవీకరించాల్సి ఉంటుంది. బళ్లారి రక్షిత అడవులలో అంతర్రాష్ట్ర సరిహద్దుకు ఆనుకుని ఉన్న లీజు ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో పొరుగు రాష్ట్రాల మధ్య దీర్ఘకాలంగా సరిహద్దు వివాదం ఉంది. సరిహద్దు నిర్ణయించడం ప్రారంభించడానికి ముందు ఈ సమస్యను పరిష్కరించుకోవాలి.

(4) సర్వే పని సమయంలో గనుల తవ్వకం జరగకూడదు.

సర్వేయింగ్ మరియు సరిహద్దు పనిని ప్రారంభించడానికి పైన పేర్కొన్న అవసరాలు నెరవేర్చిన తర్వాత, సర్వే ఆఫ్ ఇండియా బృందం మొత్తం ఆరు లీజుల సరిహద్దులను గ్రిడ్ మరియు గోళాకార పద్ధతులలో కో ఆర్డినేట్ చేసిన సరిహద్దు స్తంభాలతో గుర్తించవచ్చు."

8. దీనిని దృష్టిలో ఉంచుకుని, ఆ విషయాన్ని తదుపరి విచారణ కోసం 23.4.2010 లో జాబితా చేయాలని మేము ఆదేశించాము, కానీ పేర్కొన్న తేదీ నాటికి తుది నివేదిక దాఖలు

చేయబడలేదు, బదులుగా, అనుబంధాలతో పాటు 30.4.2010 లో దాఖలు చేయబడింది. తుది నివేదికను సమర్పించేటప్పుడు, కమిటీ ఈ క్రింది సిఫార్సులను చేసింది:

"(3) సిఫార్సులు:

(3.1) మైనింగ్ లీజు నక్షాలలో ప్రధాన వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకొని, బళ్లారి రక్షిత అడవులలో జారీ చేయబడ్డ మొత్తం లీజు నక్షాలు అటవీ ప్రాంతాన్ని పునఃసమీక్షించాలి. భూమిపై కనీసం రెండు నిర్దేశ (శాశ్వత) చిహ్నామునకు సంబంధించి అన్ని లీజు నక్షాలను సరిగ్గా మరలా గీయాలి. ఒకే ప్రభుత్వంలోని రెండు శాఖలు రెండు వేర్వేరు ఆమోదించిన నక్షాలను జారీ చేయకూడదు.

(3.2) సరిహద్దుల విభజన పనులను సులభతరం చేయడానికి బళ్లారి రక్షిత అటవీ ప్రాంతంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య అంతర్రాష్ట్ర సరిహద్దును నిర్ణయించాలని భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కర్ణాటక ప్రధాన కార్యదర్శిని ఆదేశించవచ్చు.

(3.3) సరిహద్దు గుర్తింపు సమయంలో ఎలాంటి మైనింగు కార్యకలాపాలు జరపకూడదు.

(3.4) భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా గనుల లీజుల సరిహద్దుల్లోని అన్ని స్తంభాలకు అక్షాంశ, రేఖాంశాలను కల్పించాలని, వీటిని సరిహద్దు పనుల సమయంలో చేపట్టాలి.

9. ఈ న్యాయస్థానం ఏర్పాటు చేసిన కమిటీ పైన పేర్కొన్న సిఫార్సులను చేసిన నేపథ్యంలో, మధ్యంతర మరియు తుది నివేదికను, అలాగే రికార్డులను కూడా పరిశీలించిన పక్షాల తరపు న్యాయవాదుల వాదనలను మేము సుదీర్ఘంగా విన్నాము.

10. కమిటీ యొక్క తుది నివేదిక యొక్క సిఫార్సులు అక్షరాలా మరియు స్ఫూర్తితో అమలు చేయకపోతే, ప్రతివాది నంబర్ 1–కంపెనీని ఇనుప ఖనిజం తవ్వకం కొనసాగించడానికి అనుమతించకూడదు, ఎందుకంటే తవ్వకం కార్యకలాపాలు రెండు రాష్ట్రాల మధ్య అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరియు కర్ణాటక రాష్ట్రం సరిహద్దుల విభజన మరియు నిర్ధారణను తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున హాజరైన అటార్నీ జనరల్ శ్రీ గులాం E. వాహనవతి, అలాగే సర్వే ఆఫ్ ఇండియా తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ శ్రీ గోపాల్ సుబ్రమణ్యం మా ముందు తీవ్రంగా వాదించారు. ఈ ప్రక్రియ మూడు నెలల వ్యవధిలో పూర్తయ్యే అవకాశం ఉందని వారు వాదించారు. ఇంతలో, గత నాలుగు నెలలుగా అమలులో ఉన్న వ్యాజ్యం యొక్క మునుపటి విడుతలో,

ఈ కోర్టు ఆమోదించిన ప్రస్తుత స్థితి యొక్క మధ్యంతర ఉత్తర్వు, చెప్పిన ప్రక్రియ పూర్తయ్యే వరకు కొనసాగడానికి అనుమతించబడాలి.

11. మరోవైపు, 1 వ నంబరు ప్రతివాది తరఫున హాజరైన సీనియర్ న్యాయవాదులు, శ్రీ K. పరాశరన్, శ్రీ P.P. రావు, శ్రీ ముకుల్ రోహత్గి, వారి జూనియర్ల సహాయంతో, సర్వే ఆఫ్ ఇండియా దాఖలు చేసిన తుది నివేదిక, లీజుకు తీసుకున్న ప్రాంతం నుండి ఎటువంటి మైనింగ్ కార్యకలాపాలను ఆక్రమించలేదు లేదా చేయలేదని సర్వే ఆఫ్ ఇండియా దాఖలు చేసిన తుది నివేదిక 1వ నంబరు ప్రతివాదిని అస్సలు నిందించలేమని వెల్లడిస్తుందని మా ముందు తీవ్రంగా వాదించారు. అందువల్ల, గనుల తవ్వకం కార్యకలాపాలను నిలిపివేయడానికి పిటిషనర్లు ఇప్పటి వరకు ఎటువంటి ప్రధమ దృష్ట్యా వాదమును రూపొందించలేదని వారు వాదించారు. ఈక్విటీలను రూపొందించాల్సిన సమయం ఆసన్నమైందని, వివిధ అంతర్జాతీయ కంపెనీలతో 1వ నంబరు ప్రతివాది కుదుర్చుకున్న అంతర్జాతీయ ఒప్పందాలను పరిశీలిస్తే, కనీసం వివాదరహితంగా చెప్పగలిగే ప్రాంతాల నుంచి అయినా మైనింగు కార్యకలాపాలకు ఈ కోర్టు అనుమతించాలని వారు వాదించారు.

12. సర్వే ఆఫ్ ఇండియా 4.5.2010 తేదీన దాఖలు చేసిన ఈ ఉత్తర్వులో భాగంగా ఉన్న బేస్ మ్యాపు (అనుబంధం 'A') లో చూపిన విధంగా కర్ణాటక సరిహద్దు నుండి 100 నుండి 150 మీటర్ల పరిధిలో గనుల తవ్వకం కార్యకలాపాలను నిర్వహించరాదని 1వ నంబరు ప్రతివాది తరఫున హాజరైన న్యాయవాది విచారణ సమయంలో సూచించారు. పిటీషనరు–రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటానికి, కర్ణాటక సరిహద్దుకు 150 మీటర్ల దూరంలో ఉన్న లీజులకు సంబంధించి కర్ణాటక సరిహద్దు అంతటా ముళ్ల కంచెను నిర్మిస్తామని, ఏ సందర్భంలోనైనా, సరిహద్దుల తుది విభజన పూర్తయ్యే వరకు ఆ ప్రాంతాలలో లేదా ఇతర వివాదాస్పద ప్రాంతాలలో ఎటువంటి మైనింగు కార్యకలాపాలు నిర్వహించబోమని వారు సమర్పించారు.

13. పక్షాల తరఫున న్యాయవాదులు ప్రతిపాదించిన సమర్పణలపై, మేము మా తీవ్రమైన ఆలోచన మరియు పర్యలోచనలను చేశాము. మా అభిప్రాయం ప్రకారం, 1 వ నెంబరు ప్రతివాది–కంపెనీ కర్ణాటక రాష్ట్రంలోకి రాని లేదా కర్ణాటక సరిహద్దుకు ఆనుకొని ఉన్న వివాద రహిత ప్రాంతానికి సంబంధించి మాత్రమే మైనింగు కార్యకలాపాలను ప్రారంభించడానికి అనుమతించబడుతుంది. 4.5.2010 తేది గల బేస్ మ్యాప్ అనుబంధం 'A' ప్రకారం దాని లీజుకు తీసుకున్న ప్రాంతం పరిధిలోకి వచ్చే, కానీ ఇతర లీజుదారుల లీజుకు తీసుకున్న ప్రాంతం పరిధిలోకి వచ్చే ప్రాంతాలలో ఎటువంటి మైనింగు కార్యకలాపాలు చేయడానికి కూడా ఇది అనుమతించబడదు. మరింత స్పష్టం చేయడానికి, మైనింగ్ కార్యకలాపాలను 1వ నంబరు ప్రతివాది చేత నిర్వహించవలసి వస్తే, అది

వివాదాస్పద రహిత ప్రాంతాలలో మాత్రమే చేయబడుతుందని మేము ఆదేశిస్తున్నాము. వారు ఏదైనా ఇతర ప్రాంతాన్ని ఆక్రమించడానికి ప్రయత్నిస్తే, పిటిషనర్లు 1వ నంబరు ప్రతివాది యొక్క మైనింగు కార్యకలాపాలను వెంటనే నిలిపివేయడానికి అవకాశం ఉంటుంది. పక్షాల మధ్య ఈక్విటీలను రూపొందించడానికి 1వ నంబరు ప్రతివాదికి ఈ అనుమతి ఇవ్వబడుతుంది, అయితే దీని కారణంగా 1వ నంబరు ప్రతివాది ఎటువంటి హక్కును క్లెయిము చేయలేరు, ఎందుకంటే ప్రత్యేక అనుమతి పిటిషన్ల విచారణ సమయంలో ఇది అంతిమంగా తీర్పు ఇవ్వబడుతుంది.

14. 1వ నంబరు ప్రతివాది అనుసరించాల్సిన ఆదేశాలను పర్యవేక్షించడానికి, మేము నియమించిన అదే కమిటీ 1వ నంబరు ప్రతివాది ఖర్చుతో బేస్ మ్యాప్ (అనుబంధం 'A') ప్రకారం కర్ణాటక సరిహద్దు వద్ద తాత్కాలిక కంచె వేస్తుంది మరియు ఏ సమయంలోనైనా ఆ ప్రదేశాన్ని సందర్శించడానికి మరియు ఈ విషయాన్ని మాకు నివేదించడానికి స్వేచ్ఛను కలిగి ఉంటుంది. దాని ఏదైనా ఉల్లంఘన జరిగినట్లయితే, 1వ నంబరు ప్రతివాది ఈ న్యాయస్థానాన్ని ధిక్కరించినందుకు తనను తాను బహిర్గతమవుతాడు. కర్ణాటక సరిహద్దు అంతటా 10 అడుగుల ఎత్తులో ముళ్ల కంచె వేసిన తర్వాతే 1వ నంబరు ప్రతివాది మైనింగు కార్యకలాపాలను ప్రారంభించబడతాడు.

15. ఈ కోర్టు 22.3.2010 తేదీన జారీ చేసిన ఉత్తర్వు ద్వారా ఏర్పాటు చేసిన కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరియు కర్ణాటక రాష్ట్ర సరిహద్దులను గుర్తించడం కొనసాగిస్తుంది. ఈ వ్యాజ్యంలో కర్ణాటక రాష్ట్రం ప్రతివాది కానందున, నిర్ణీత వ్యవధిలో సరిహద్దు నిర్ణయానికి సహకరించి, పూర్తి సహాయం అందించడానికి వీలుగా అటవీ శాఖ, గనుల శాఖ అధికారులను నియమించాలని మేము కర్ణాటక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కోరుతున్నాము.

16. అయినప్పటికీ, సరిహద్దు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడానికి మరో మూడు నెలల వ్యవధిని మంజూరు చేయమని కమిటీ మమ్మల్ని అభ్యర్థించినప్పటికీ, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి రెండు నెలల సమయాన్ని మాత్రమే మంజూరు చేయడం సరైనదని మేము భావిస్తున్నాము.

17. అవసరమైతే తదుపరి ఆదేశాల కోసం ఈ కోర్టును ఆశ్రయించే స్వేచ్ఛ ఏ పక్షానికైనా ఉంటుందని కూడా మేము స్పష్టం చేస్తున్నాము. పైన పేర్కొన్న ఆదేశాలతో, ఈ కోర్టు 11.3.2010 తేదీన జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను కాలానుగుణంగా పొడిగిస్తూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వును పైన పేర్కొన్న మేరకు సవరించబడినది.

18. సరిహద్దుల విభజన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని పక్షాలు కమిటీకి పూర్తిగా సహకరిస్తాయని, దాని పనులకు ఎలాంటి ఆటంకం కలగబోదన్నారు. వారు కూడా ఈ ఉత్తర్వును అతిక్రమించడానికి ఏ విధంగానూ ప్రయత్నించరు.

19. కమిటీ సమర్థవంతంగా సరిహద్దు నిర్ణయించే ఉద్దేశ్యంతో, సరిహద్దు నిర్ణయించవలసిన ప్రాంతంలో మైనింగు కార్యకలాపాలను నిలిపివేయమని 1వ నంబరు ప్రతివాదిని కోరడానికి కమిటీకి అనుమతి ఉంటుంది మరియు 1వ నంబరు ప్రతివాది దానిని ఖచ్చితంగా పాటించాలి.

20. ప్రత్యేక అనుమతి పిటీషన్లను నిర్ణీత సమయంలో విచారణ కోసం జాబితాలో చేర్చాలి.

ప్రత్యేక పిటీషన్లు వాయిదా పడ్డాయి.

అనువాదకులు–ARK.

అనువదించిన ఆంగ్ల పేజీల సంఖ్య– 10.